సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ సునీత

గౌతంనగర్: డివిజన్‌కు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీతతో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ.. అర్హులైన నిరుపేదలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జేఏసీ వెంకన్న, మేకల రాముయాదవ్ ఉన్నారు.

రూ.5 లక్షలతో అభివృద్ధి పనులు



పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

రామంతాపూర్ : డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ సత్యనారాయణస్వామి దేవాలయంలేన్‌లో రూ. 5 లక్షలతో చేపట్టే కొత్త తాగునీటి పైపులైన్ పనులను శనివారం కార్పొరేటర్ బండారి శ్రీవాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో కలుషిత తాగునీరు సరఫరా అవుతుందని తన దృష్టికి వచ్చిందన్నారు. దశలవారీగా తాగునీటి సమస్యను పరిష్కరిస్తానన్నారు. జలమండలి మేనేజర్ రవీందర్‌గౌడ్, కిషన్, బీజేపీ నేతలు వేముల తిరుపతయ్య, శ్రీను, భాస్కర్, శైలేందర్ తదితరులున్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



అల్వాల్: సూర్యనగర్‌లోని సెయింట్ ఆల్ఫోన్సెస్ స్కూల్‌లో శనివారం ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మధురానగర్ ఎస్సై కేవీ.రంగారెడ్డి హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు ఆయన పతకాలను అందజేసి అభినందించారు. స్కూల్ విద్యార్థి నాయకుడిగా సాంబశివ, స్కూల్ గర్ల్‌గా నేహాలు ఎన్నికయ్యారు. కరస్పాండెంట్ జెరాడ్ సామ్యెల్, చంద్రమోహన్, సతీష్, జనార్దన్, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మర్యాద పూర్వక కలయిక



నూతన కార్యవర్గాన్ని సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్

కుషాయిగూడ: నూతనంగా ఎన్నికైన చర్లపల్లి డివిజన్, చక్రిపురం కాలనీ సంక్షేమసంఘం ప్రతినిధులు మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం వారిని ఘనంగా సత్కరించి అభినందించారు. సమన్వయంతో పనిచేసి కాలనీని అభివృద్ధి పథంలో నిలపాలని సూచించారు. అధ్యక్షుడు పాండుముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అశోక్, లక్ష్మణ్‌గౌడ్, రాఘవరెడ్డి, సహదేవ్, బ్రహ్మం, యాకయ్య, వెంకటేష్‌గుప్తా, వినోద్, రవీందర్, సంతోష్, నాగరాజు, శ్రీనివాస్, రాజు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

జీవిత సమరాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలి



పట్టాలు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్‌రూరల్: ఇంజినీరింగ్ పట్టాతో బయటకు వెళ్తున్న విద్యార్థులు జీవిత సమరాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల మెయిన్ క్యాంపస్, కండ్లకోయలోని సీఎంఆర్‌ఐటీ, టెక్నికల్ క్యాంపస్‌లలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ రామస్వామిరెడ్డి, సీఎంఆర్ గ్రూప్స్ కార్యదర్శి గోపాల్‌రెడ్డి, సీఈఓ అభినవ్‌రెడ్డి, డైరెక్టర్లు భూపాల్‌రెడ్డి, శ్రీశైలంరెడ్డి, జంగారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్టాప్ సరే.. షెల్టర్ ఏదీ ?



సాయినగర్ చౌరస్తాలో రోడ్డుపై బస్సు కోసం ఎదురు చూస్తున్న మహిళలు

బస్‌షెల్టర్ లేక ప్రయాణికుల అవస్థలు

- ఏళ్ల తరబడి సమస్యను పరిష్కరించని వైనం
- తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

గౌతంనగర్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గౌతంనగర్ డివిజన్‌లో పలు ప్రాంతాల్లో బస్‌షెల్టర్లు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. డివిజన్ పరిధిలోని సుమారు 35 బస్తీలు, లక్షలాది మంది నివాసం ఉంటున్నారు. రోజూ వాణినగర్, సాయినగర్, మిర్జాల్‌గూడ, భవానీనగర్, మల్లికార్జుననగర్, ఉత్తమ్‌నగర్, జ్యోతినగర్‌లలోని బస్టాప్‌ల నుంచి వేలాది మంది ఉద్యోగులు, విద్యార్థిని, విద్యార్థులు, వ్యాపార సమూదాయలకు వచ్చే ప్రయాణికులు బస్సుల్లో ప్రయాణం సాగిస్తుంటారు. బస్టాప్‌లు ఉన్నప్పటికీ షెల్టర్లు లేకపోవడంతో తమ గమ్యస్థానాలకు వెళ్లడానికి బస్సులు వచ్చేంత వరకు గంటల తరబడి ప్రయాణికులు ఎదురు చూడాల్సి వస్తుంది.

వర్షం వస్తే తడవాల్సిందే..

వర్షం వచ్చిందంటే కనీసం తలదాచుకునేందుకు వీలు లేకుండా ఉందని, దీంతో సమీపంలోని దుకాణాల వద్ద వేచి చూడాల్సిన పరిస్థితి ఉందని ప్రయాణికులు వాపోయారు.

ఏళ్లతరబడి సమస్య..

మల్కాజిగిరి సర్కిల్‌లోని 6 డివిజన్లలో ఏళ్ల తరబడి బస్‌షెల్టర్ల సమస్య ఉంది. మినీ ఇండియాగా పేరున్న మల్కాజిగిరిలో బస్టాప్‌లు ఉన్నా.. షెల్టర్ లేకపోవడంతో అధికారుల వైఫల్యమేనని, పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చర్లపల్లి రైల్వేస్టేషన్ జంక్షన్ కావడంతో ప్రయాణికుల రద్దీ ఎక్కువైంది. మల్కాజిగిరి నుంచి రోజూ సికింద్రాబాద్‌తో పాటు చర్లపల్లి రైల్వేస్టేషన్‌కు రాకపోకలు సాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, స్వచ్ఛంద సంస్థలు స్పందించి మల్కాజిగిరి సర్కిల్‌లో బస్‌షెల్టర్ల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రతిరోజూ ఇబ్బందే.. !



మల్కాజిగిరి సర్కిల్, గౌతమ్‌నగర్ డివిజన్లలో బస్‌షెల్టర్లు లేకపోవడంతో రోజూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఎండకు ఎండుతూ.. వర్షానికి తడుస్తున్నారు. బస్టాప్‌లు ఉన్నప్పటికీ షెల్టర్లు లేకపోవడంతో గంటల తరబడి రోడ్లు, వ్యాపార దుకాణాల ముందు నిలబడి అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని బస్‌షెల్టర్లను నిర్మించాలి.

– వాసు, మల్లికార్జుననగర్



వాణీనగర్‌లో రోడ్డుపై వేచి ఉన్న ప్రయాణికులు

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

మౌలాలి : అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మౌలాలి కార్పొరేటర్ సునీత సూచించారు. డివిజన్ పరిధిలోని క్రియేటివ్‌నగర్, హనుమాన్‌నగర్, మొగల్ కాలనీల్లో రూ. 27 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎంతో కాలంగా అభివృద్ధికి నోచుకోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ పైపులైన్లు, సీసీ రోడ్లు నిర్మించి ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. నిధులు మంజూరుకు కృషి చేసిన ఎంపీ ఈటలకు కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు. లోకనాథం, బీజేపీ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్, శివగౌడ్, శ్రీనివాస్‌యాదవ్, రాజు, కిరణ్, పవన్, నిఖిల్, కాలనీవాసులు లక్ష్మి, ప్రసాద్, రత్న, రాజ్యలక్ష్మి, భాస్కర్, శేఖర్, పవన్‌శర్మ, మనోజ్ పాల్గొన్నారు.



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సునీత తదితరులు

స్థానిక సమస్యలపై ఎమ్మెల్యే పర్యటన



హరిజన బస్తీలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్: డివిజన్ హరిజన బస్తీలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి, అధికారులతో కలిసి పర్యటించారు. హరిజనబస్తీలో బస్తీ గ్రామకంఠంలోని ఇళ్లకు పట్టాలు లేకపోవడంతో నీటిబిల్లులు అధికంగా వస్తున్నాయని, దీంతో పేదలపై భారం పడుతోందన్నారు. నీటి బిల్లులు మాఫీ చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. వారు కొత్త మీటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారన్నారు. దీనికయ్యే ఖర్చులో తన వంతు సాయం చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఉపాధి కల్పనకు కృషి..

మహిళ భవన్‌లో ఉపాధి కల్పనకు కృషి చేసిన మహిళ భవనం అందుబాటులో ఉండేలా కృషి చేయాలని కోరారు. వీధి దీపాలు వేయించాలని, లోతట్టు ప్రదేశాలలో డ్రైనేజీ, సీసీరోడ్డు సమస్యలను పరిష్కరించాలని, పారిశుద్ధ్య నిర్వహణ చేయించాలని కోరారు. దీనిపై స్పందించిన ఆయన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జలమండలి మేనేజర్ కృష్ణమాచారి, లైన్‌మెన్ రమేష్, ఏఈ వరుణ్‌దేవ్, కార్పొరేటర్లు శాంతి, సబిత , లడ్డూనరేందర్‌రెడ్డి, జేఏసీ సురేందర్‌రెడ్డి, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, లక్ష్మణ్‌యాదవ్, శోభన్, శరణగిరి, అరుణ్, యాదగిరిగౌడ్, వెంకటేష్‌యాదవ్, సందీప్, అరవింద్, మహేష్, పవన్, శ్రీధర్‌గౌడ్, ఆరీఫ్, రహమత్ తదితరులు పాల్గొన్నారు.



డ్రైనేజీ పైపులైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ లక్ష్మీ ఎన్‌క్లేవ్‌లో రూ.5 లక్షలతో చేపట్టే డ్రైనేజీ పైపులైన్ పనులను శనివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం కాలనీలో ఆయన పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. లడ్డూ నరేందర్‌రెడ్డి, జేఏసీ సురేందర్‌రెడ్డి, డోలి రమేష్, పరమేష్, లక్ష్మణ్‌యాదవ్, శోభన్, వెంకటేష్‌యాదవ్, పవన్, మహేష్, ప్రశాంత్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి, సతీష్, ఆరీఫ్, రహమత్, సురేష్, వెంకటేష్, ప్రశాంత్, జావేద్, రాజేందర్, కాలనీవాసులు రాజుయాదవ్, వెంకట్, మల్లారెడ్డి, రవికుమార్‌రెడ్డి, రవి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన

మల్లాపూర్: నాచారం న్యూ రాఘవేంద్రనగర్‌లో రూ.20 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులను శనివారం నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాఘవేంద్రనగర్ నుంచి ఇందిరానగర్ వెళ్లే దారిలో డ్రైనేజీ పనులను పరిష్కరించి రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నామని తెలిపారు. డ్రైనేజీ, సీసీరోడ్డు పనులను చేపట్టడంతో కాలనీవాసులు కార్పొరేటర్‌ను ఘనంగా సత్కరించారు. వర్క్‌ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ నేతలు సాయిజెన్‌శేఖర్, కట్ట బుచ్చన్నగౌడ్, చంద్రశేఖర్, నరసింహ, రవి, కాలనీవాసులు సత్తయ్యయాదవ్, వెంకటేష్‌గౌడ్, రహీంబాయ్, హరీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



రాంచందర్ (ఫైల్)

మేడిపల్లి: కుటుంబకలహాలతో మనస్థాపం చెంది ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ అశోక్ నగర్‌కు చెందిన నాగవెల్లి రాంచందర్(55)కు భార్య శ్రీవాణి, ముగ్గురు పిల్లలు గతేడాది నుంచి భార్యాపిల్లలతో దూరంగా ఉంటున్నాడు. దీంతో అతడు మద్యానికి బానిసై తన తల్లితో ఉంటున్నాడు. కుటుంబానికి దూరం కావడంతో తీవ్ర మనస్థాపానికి గురై శనివారం ఉదయం 8.30 గంటకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న భార్య మేడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అయ్యప్ప ఆలయంలో చోరీ

మేడ్చల్‌రూరల్: అయ్యప్ప ఆలయంలో చోరీ జరిగిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న అయ్యప్ప ఆలయంలో శుక్రవారం రాత్రి దుండగులు ఆలయంలోకి చొరబడి ముక్కండి, చెమ్మలు, హుండీలోని డబ్బులతో పరారయ్యారు. విషయం తెలుసుకున్న మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్లూస్‌టీంతో ఆధారాలు సేకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తాగునీటి వృథా !

మేడ్చల్: మేడ్చల్ రైల్వేస్టేషన్ రోడ్డులో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద తాగునీటి పైపులైన్ లీకవుతుండటంతో నీరు పూర్తిగా వృథా అవుతున్నాయి. ఆసుపత్రి ఎదుట ఉన్న పైపులైన్ మ్యాన్‌హోల్ వద్ద నీరు బయటికొచ్చి రోడ్డుపై చేరడంతో రోడ్డంతా జలమయమైంది. రైల్వేస్టేషన్ రోడ్డులో తాగునీరు పైకి చేరడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అలరించిన కూచిపూడి ప్రదర్శన



ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శనివారం పావనిశ్రీలత శిష్యబృందంచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు అలరించాయి.

గ్రామాలకు ఫ్రీజర్లు

మేడ్చల్: సామాన్యులు మృతి చెందితే వారి అంత్యక్రియల వరకు భౌతికకాయాలను ఉంచేందుకు డీప్ ఫ్రీజర్ బాక్సులను ఎమ్మెల్యే మల్లారెడ్డి తన సేవా సంస్థ ద్వారా ఫ్రీజర్లను పలు గ్రామాలకు అందజేశారు. ఉమ్మడి మేడ్చల్‌లోని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ గౌడవెళ్లి, మేడ్చల్ మున్సిపాలిటీ మేడ్చల్, ఎల్లంపేట్ మున్సిపాలిటీ డబీల్‌పూర్ గ్రామాలకు ఆయన ఫ్రీజర్ బాక్సులను అందజేశారు. దయానంద్ యాదవ్, రాజు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఫ్రీజర్‌లను గ్రామాలకు చేర్చారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి



కృష్ణానగర్‌లో డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్

కుషాయిగూడ: నియోజకవర్గంలోని పది డివిజన్లను అభివృద్ధి పథంలో నిలిపి, ఉప్పల్ సమగ్రాభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్, కృష్ణానగర్ కాలనీలో రూ.14 లక్షలతో నిర్మించ తలపెట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను శనివారం స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీరోడ్లు, తాగునీరు, డ్రైనేజీ నిర్మాణం తదితర మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఆ దిశగానే కార్యాచరణ చేసి ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కార్పొరేటర్లు డివిజన్ అవసరాలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను తన దృష్టికి తీసుకురావాలన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలకు పరిష్కారం లభించేలా చూస్తానన్నారు. నిత్యం నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ.. అభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం..

డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ కాలనీలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, కుషాయిగూడ ఏసీపీ వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్‌లతో కలిసి ప్రారంభించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు దోహదపడతాయని, ప్రతి కాలనీలో విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి..

మల్లాపూర్: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నాచారం విద్యా భారతి హైస్కూల్‌లోని ఓ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు బ్యాడ్జిలను అందజేశారు. గ్రేటర్ బీఆర్ఎస్ నేత సాయిజెన్ శేఖర్, స్కూల్ ప్రిన్సిపాల్ బాల వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాడ్జిలను అందజేస్తున్న ఎమ్మెల్యే

కాంగ్రెస్ నాయకుల సంబురాలు



మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

మల్లాపూర్: రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించడంపై కాంగ్రెస్ నాయకులు సంబురాలు నిర్వహించుకున్నారు. శనివారం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మల్లాపూర్, మీర్‌పేట్, నాచారం డివిజన్లకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ, మల్లికార్జునఖర్గే సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు కప్పర సాయికిరణ్‌గౌడ్, మీర్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు అంజయ్య నాచారం డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు కృష్ణారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, ఉమేష్‌గౌడ్, రాజు, హెచ్‌ఆర్.మోహన్, అనిల్‌కుమార్, మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కేటాయిస్తూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ.. ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్‌పటేల్ ఆధ్వర్యంలో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ, టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ రఫీ, విజయ్, శ్రీకాంత్‌యాదవ్, శ్రావణ్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, సతీష్, అశోక్ పాల్గొన్నారు.

అల్వాల్: కాంగ్రెస్ ప్రభుత్వం కేబినెట్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ మాజీ కౌన్సిలర్లు ఎల్ఆర్.ప్రసాద్, చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో నేరెడ్‌మెట్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. చంద్రశేఖర్, పీసీసీ డెలిగేట్ ఆర్.చంద్రశేఖర్, కాంగ్రెస్ నేతలు శ్రీను, గోకుల్, ప్రభ, రాఘవన్, రాజలింగం, యాది, ప్రవీణ్, ప్రేమ్‌కుమార్, మహేష్, మోహన్, కృష్ణ, సాయి, మధురెడ్డి, నారాయణరెడ్డి, శంకర్, అజయ్, రవీందర్ తదితరులున్నారు.



రామంతాపూర్‌లో..

42 శాతం రిజర్వేషన్లపై హర్షం..

ఉప్పల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కేటాయించడాన్ని స్వాగతిస్తూ.. శనివారం ఉప్పల్ చిలుకానగర్ చౌరస్తా వద్ద ఉప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. జగన్నాథ్‌గౌడ్, అంజన్న, మోహన్‌రెడ్డి, రామకృష్ణ, దేవిరెడ్డి, బాలరాజు, రఘు తదితరులున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మల్లాపూర్: 33/11 కేవీ మల్లాపూర్ నోమా సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ అన్నపూర్ణ కాలనీ ఫీడర్ పరిధిలో విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. 11 కేవీ స్టాండర్డ్ టెల్స్‌ఫీడర్ పరిధిలో 11 గంటల నుంచి 2 గంటల వరకు, మల్లాపూర్ పారిశ్రామికవాడ, 11 కేవీ మల్లాపూర్ విలేజ్ ఫీడర్ పరిధిలో 11 గంటల నుంచి 3 గంటల వరకు, 11 కేవీ భవానీనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి 3 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నట్లు ప్రకటించారు.

- నాచారం సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ చందమామా ఫీడర్ పరిధిలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నాచారం ఐడీఏ రోడ్ నెంబర్ 09,10 ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. దుర్గానగర్ ఫీడర్ పరిధిలో 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, ఐడీఏ నాచారం రోడ్ నెంబర్ 18, మల్టీస్టీల్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఐడీఏ రోడ్ నెంబర్ 7,8 టెక్ పార్క్ ఫీడర్ పరిధిలో 11 కేవీ ఏపీఫుడ్ ఫీడర్ ఉదయం 11 గంటల నుంచి 11.30 వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఐలా కమీషనర్ కార్యాలయం, చిలుకానగర్ ఎక్స్‌రోడ్, ఐడీఏ నాచారం, మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు ఐడీఏ నాచారం రోడ్ నెంబర్ 12,15, నాచారం ఇండోర్ సబ్‌స్టేషన్ కాకతీయ కర్షక్ పరిధిలో గౌతమీపైప్స్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు, ఐడాఏ నాచారం రోడ్‌నెంబర్ 06, సురానా ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు సుప్రభాత్ స్కూల్, బాబానగర్, ఐస్ ఫ్యాక్టరీ, సురానా ఇండస్ట్రీస్, ఐడీఏ రోడ్‌నెంబర్ 02, అకాడమీ హైట్స్ స్కూల్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని నాచారం ఏఈ నాగరాజు తెలిపారు.

నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారం



ధర్మకర్తలుగా ప్రమాణ స్వీకారం చేసిన ఆలయ కమిటీ సభ్యులు

కుషాయిగూడ/ కాప్రా: పద్మావతి వేంకటేశ్వర స్వామి ఆలయ నూతన పాలకమండలిని ప్రభుత్వం ప్రకటించింది. ధర్మకర్తలుగా నియమితులైన వారు ఆలయ ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఎండోమెంట్ అధికారులు, ఆలయ ఫౌండర్ చైర్మన్, ఆలయ అధికారులు వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వెంకట్‌రెడ్డి, గోపాల్, మేఘరాజ్, సదానందం, శ్రీనివాసులు, రాకేష్, కాశిరెడ్డి, సుజితరెడ్డి, రమాదేవి, బల్వంత్‌రెడ్డి, వినోద్‌కుమార్, మోహన్‌రెడ్డి, క్రాంతి కుమార్, బాల్‌నర్సింహ్మా ధర్మకర్తలు ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ కార్పొరేటర్లు ధన్‌పాల్‌రెడ్డి, పావనీరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్‌రెడ్డి, నాయకులు కొత్త అంజిరెడ్డి, సీతారాంరెడ్డి, పోచయ్య, రఘు, నీరజారెడ్డి, ఏఎస్‌రావునగర్ డివిజన్ పార్టీ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్, గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220376
9912225470
9912220571